





పాత పెన్షన్ పునరుద్దరించాలి

ప్రజాశక్తి- నెల్లూరు: ప్రతి పక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నవకోటేశ్వరరావు డిమాండు చేశారు.



శుక్రవారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పాత పెన్షన్ విధానం అమలు పరచాలని పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించి చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన నాలుగు సంవత్సరాలుగా యుటిఎఫ్ పెద్ద ఎత్తున ఇతర సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తుందన్నారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మాట్లాడుతూ 2003 డి ఎస్ సి లో ఎంపికై పాంశా విధానం వల్ల ఆలస్యంగా జాయిన్ అయిన వారందరికి కేంద్ర ప్రభుత్వ 2017లో ఇచ్చిన 57 ప్రకారం పాత పెన్షన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎంసి అచ్చయ్య, కోశాధికారి ఏ మురళీధర్ రావు, కె. నాగిరెడ్డి, ఎస్ కె ఖాజావలి, సురేంద్రబాబు, జి.దయాకర్, కార్యదర్శులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రల్లో ప్రజల కష్టాలు తెలుసుకున్నాం..!

- జిల్లా అభివృద్ధి కోసం పోరాటం సాగిస్తాం..
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్
- ముగిసిన సిపిఎం పాదయాత్రలు
- నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పాదయాత్రల్లో జిల్లా ప్రజల కష్టాలు, కన్నీళ్లు తెలుసుకున్నామని, జిల్లా సమాగ్రాభివృద్ధి కోసం పోరాటం సాగిస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అన్నారు. జిల్లా సమాగ్రాభివృద్ధి కోసం సిపిఎం 11 రోజులు నిర్వహించిన మూడు పాదయాత్రలు శుక్రవారంతో ముగిశాయి. ఆత్మకూరు బస్టాండ్ నుంచి నర్తకి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ నిర్వహించిన బహిరంగసభలో గఫూర్ మాట్లాడుతూ జిల్లా సమాగ్రాభివృద్ధి కోసం మూడు చోట్ల నుంచి 11 రోజులు సిపిఎం పాదయాత్రలు నిర్వహించిందన్నారు. జనం ఓట్లు కోసం పాదయాత్రలు సాగలేదని ప్రజల కోసం నిర్వహించామన్నారు. అనేక సమస్యలను ప్రజలు నేతల దృష్టికి తీసుకొచ్చారని, సాగునీరు, పరిశ్రమలు, స్థానికులకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, గ్రామాల అభివృద్ధి అనేక అంశాలపై పోరాటం సాగిస్తామన్నారు. అనేక సార్లు సిపిఎం పాదయాత్రలు నిర్వహించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జోస్యం చెప్పే చిలకగా తయారయ్యారని, కేవలం బటన్ నొక్కేందుకే ముఖ్యమంత్రి అవసరమా అన్నారు. రాష్ట్రంలోకి పరిశ్రమలు రావడం లేదన్నారు. ఒక వేళ వచ్చినా వైసిపి నేతల తీరు వల్ల రాష్ట్రం నుంచి వెళ్లిపోయే పరిస్థితి వస్తోందన్నారు. తిరుపతిలోని అమర్‌రాజ్ బ్యాటరీ తెలంగాణ వెళ్లగా వైసిపి నేతలు చేతులు విమర్శించారు. చదువు కున్న యువత చెన్నయ్, బెంగుళూరు, పూణే, హైదరాబాద్‌లలో ఉద్యోగాల కోసం వెళ్లాల్సి వస్తుందన్నారు. నాలుగున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను రాష్ట్రంలో తీసుకోరాలేదన్నారు. నెల్లూరు, గూడూరు, ఇతర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేశారా.. ఒక వేళ చేసుంటే స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. కేవలం జీఓలు విడుదల చేసి సంతోష పడిపోతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేయడానికి సిపిఎం ప్రయత్నం చేయడం దారుణమన్నారు. గ్రామాల్లో కనీసం ఒక్క పనికూడా చేయలేదని పరిస్థితి తుల్లో సర్పంచ్‌లున్నారన్నారు. అభివృద్ధి, పరిశ్రమల రాకపోవడం, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, పోలవరంకు నిధులు రాబట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు బిజెపికి మద్దతు పలుకుతున్నారని, కనీసం ఒక్క మాట మాట్లాడడం లేదన్నారు. రెండు పార్టీలు బిజెపికి తలొగ్గి పనిచేస్తున్నాయన్నారు. ప్రజలు దీనిని గమనిస్తున్నా రన్నారు. ఓట్లు, సీట్లు కోసం గతంలో వైసిపి, టిడిపిలు యాత్రలు నిర్వహించాయన్నారు. సిపిఎం ప్రజల కోసం పాదయాత్రలు నిర్వహిస్తుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కృష్ణపట్నం పోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదానికి కట్ట బెట్టాలా చేశారన్నారు. యాజమాన్యంపైకి ఇడి, ఇతర సంస్థలను పంపి, బయపెట్టి అదానికి అమ్మేలా చేశారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 11 రోజుల పాటు పాదయాత్రలో ప్రజలు అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని, అన్ని విషయాలను చర్చించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రామాయపట్నం పోర్టు నుంచి సాగునీటి విషయాల వరకు ప్రజల కష్టాలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, మూలె వెంగయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, తుళ్లూరు గోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బీ, నగర, రూరల్ కార్యదర్శులు కత్తిశ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

ఉద్యోగుల హక్కుల తొలిగింపు దుర్మార్గం ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రభుత్వం విలీనం పేరుతో కార్మికుల, ఉద్యోగుల హక్కులు తొలగింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గమని ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయం ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్వర్యంలో ఉద్యోగులు కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ డబ్ల్యు ఎఫ్ జనరల్ సెక్రటరీ అయ్యప్ప రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ నెం.1/2019 డిపోలలో సమాన న్యాయంకోసం విధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 70, 71 జీఓలను తక్షణమే సవరణ చాలన్నారు. నెల్లూరు-2 డిపో మేనేజర్ ఇచ్చిన పనిష్ మెంట్‌ను డిప్యూటీ సిటీఎంతో సమీక్ష జరిపించాలని, ఉద్యోగుల పట్ల డిఎం మొండి వైఖరి విడనాడాలన్నారు. ప్రతినెలా బ్రాంకులను పూరించాలని డిమాండ్ చేశారు. మహిళా కండక్టర్లకు డ్యూటీల విషయంలో సూపర్‌వైజర్లు వివక్షత విడనాడాలని, వారికి అన్ని రకాల లీవులు సకాలంలో అందజేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డబ్ల్యుఎఫ్ నాయకులు కట్ట సుబ్రహ్మణ్యం, సంధ్యా రాణి, ఎ.కృష్ణయ్య, జిలాని బాషా, పలువురు నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

'మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలి'

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జపం చేస్తున్నారని జనసేన నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా విమర్శించారు. శుక్రవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు రోజుల క్రితం సామర్లకోటలో జరిగిన సభలో సిఎం జగన్ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నా మన్నారు. సభ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు పవన్ కళ్యాణ్ గురించే మాట్లాడడం దారుణమన్నారు. ఈసారి రోజాకు నగరిలో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో జనసేన నేతలు, వీర మహిళలు, యశ్ధాని , మంజులమ్మ , సునంద , సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మీటింగ్‌లో రచ్చ..!

- కావలి ఎంఎల్ఎ బాయ్‌కాట్
- ఉదయగిరి నేతల మధ్య వాగ్వాదం
- నెల్లూరు నేతల మూగనోము
- రెండో రోజు సమన్వయ సమావేశంలో వాడివేడి చర్చ



ఎంపి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి సమన్వయకమిటీ సమావేశాల్లో వాడివేడి చర్చసాగింది. నేతల మధ్య వాగ్వాదం సాగింది. ఆయన అభ్యర్థిగా వద్దని కొందరు,.. ఆయన ఉంటే నేను పని చేయనని మరొకరు.. ప్రజలు తమ పని తాము చేసుకుంటారని ఇంకొందు..రెండో రోజు సమావేశ తీరిది. అభ్యర్థుల ఎంపిక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చూసుకుంటారని, తనకు ఏ మాత్రమూ సంబంధం లేదని, అందరూ కలిసి పార్టీకోసం పనిచేయాలని విజయసాయిరెడ్డి నేతలను కోరారు.

వైసిపి రెండో రోజు సమావేశంలో అందరూ బావించినట్లే రచ్చసాగింది. జిల్లాలోని మూడునియోజక వర్గాల సమావేశంలో శుక్రవారం జరిగింది. నెల్లూరు సిటీ, ఉదయగిరి, కావలి నియోజకవర్గంలోని పార్టీలో తీవ్రమైన విబేధాలున్నాయి.ఇవే అంశాలు మీటింగ్‌లో బయటపడ్డాయి. ఉదయం నెల్లూరు సిటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌యాదవ్‌ను వ్యతిరేకిస్తున్న నేతలందరూ వచ్చినా ఎవరు ఏమీ మాట్లాడలేదు. పార్టీ ఎవరికి అవకాశం కల్పిస్తే వారిని గెలిపించాలని విజయసాయిరెడ్డి కోరారు. అభ్యర్థులను ప్రకటించే స్థాయి తనది కాదని, సిఎం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. బయటకొచ్చిన సిటీ నేతలు పార్టీ నిర్ణయం ప్రకటించారని, నెల్లూరు ప్రజలు ఎప్పుడో ఒక నిర్ణయానికి వచ్చారని అదే జరుగుతుందని వ్యాఖ్యానించారు. జనసేన నుంచి వినోద్‌రెడ్డి వైసిపిలో చేరే సమయంలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఉదయగిరి నియోజకవర్గ సమావేశంలో వాడి వేడి చర్చలు సాగాయి. ఉదయగిరి అభ్యర్థి విషయం చెప్పాలని రమణయ్య కోరారు. అభ్యర్థి విషయంలో సిఎం నిర్ణయం తీసుకుంటారని, రాజారెడ్డి కేవలం సమన్వయకర్త మాత్రమేనని స్పష్టం చేశారు. అల్లూరు రాజు మాట్లాడుతూ మేకపాటి రాజారెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, ఆయన అభ్యర్థి అయితే ఉదయగిరిలో నష్టపోతా మన్నారు. అభ్యర్థిని మార్చాలని చెప్పారు. పార్టీ నేతలనే ఆయన ఇబ్బంది పెడుతున్నారని సమావేశంలో మాట్లాడారు. ఉదయగిరిలో ఏడుగురు నేతలు పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని విజయసాయిరెడ్డిని కోరారు. అందుకు ఆయన పార్టీలో అందరిని కలుపుకుపోవాలని, ఎవరిని పార్టీ దూరం చేసుకోదని స్పష్టం చేశారు. కొందరు మేకపాటి రాజారెడ్డికి అనుకూలంగా, మరికొందరు ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఉదయగిరి నేతల బయట వాగ్వాదం చేసుకున్నారు. కావలి నియోజవర్గ సమావేశం రచ్చరచ్చగా సాగింది. ఇటీవల పార్టీ నుంచి సస్పెండ్ అయిన సుకుమార్‌రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. అందరిని పార్టీలో కలుపుకుపోవాలని నేతలు చెప్పడంతో ఆయన ఉంటే తాను ఉండనని ఎంఎల్ఎ రామ్‌కుమార్‌రెడ్డి సమావేశం నుంచి ఆగ్రహంగా వెళ్లి పోయారు. జగన్‌మోహన్‌రెడ్డి వద్దే తేల్చుకుంటానని, సుకుమార్‌రెడ్డితో కలిసి పనిచేయడం జరగదని చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారు. తరువాత నేతలు సర్దిచెప్పి సుకుమార్‌రెడ్డి సమావేశం నుండి పంపేశారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ మళ్లీ తిరిగి వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. కావలి నేతలు సమావేశం బయట వాగ్వాదం చేసుకున్నారు. ఎనిమిది నియోజకవర్గాల్లో మూడు నియోజవర్గాలో సమన్వయం నేతలకు తలనొప్పిగా మారింది.

అదనపు ఛార్జీలతో అవస్థలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: యూజర్, సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు మోయలేని భారం ప్రజలపై వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే తగ్గించాలని సిపిఐ నగర కార్యదర్శి నాగేంద్ర సాయి పేర్కొన్నారు. నగర సమితి ఆధ్వర్యంలో పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని కోరుతూ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 16వ తేదీ వరకు కరెంటు ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

వైసిపిలోకి వినోద్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది: జనసేనపార్టీ నేతల, ఇటీవల ఆపార్టీకి రాజీనామా చేసిన కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వైసిపి జిల్లా అధ్యక్షులు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా సమన్వయకర్త విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కనుర్తిపాడు సెంటర్ నుంచి ర్యాలీగా విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. 1500 మంది తను అనుచరులు వెంటరాగ ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినోద్ మంచి నిర్ణయం తీసుకున్నారని, పార్టీ అండగా ఉంటుంది మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి అన్నారు. వినోద్‌రెడ్డి పార్టీలో చేరిన సమయంలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్ లేకపోవడం విశేషం.కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాద్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పుతున్న దృశ్యం

సిఐటియు జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని నరుకూరు సెంటర్ లోని కామ్రేడ్ జెక్కా వెంకయ్య స్మారక కా ర్యాలయంలో శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు సిఐటియు జండాను ఆవిష్కరించారు.నెల్లూరు జిల్లా సమగ్ర అభివ ద్ధి కోసం సిపిఎం చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా సిఐటీయు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఇదే సెంటర్ లో సారాయి వ్యతిరేక ఉద్యమంలో ఆశువులు బాసిన కామ్రేడ్ వెలిచర్ల నారాయణ స్థూపానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ పూలమాలవేశారు. అనంతరం పాదయాత్ర బందం నివాళులర్పించింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు రాజా మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగులు శ్రీనివా సులు, నాయకులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, కె. పెంచల నరసయ్య, ఆలూరి తిరుపాలు, కాల్తీరెడ్డి రమణమ్మ, పచ్చ మధు, ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరశురామయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీను ,నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వలేటివారిపాళెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి తెలిపారు. మండలంలోని బడేవారిపాలెంలో గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జెడ్‌పిటిసి భారతి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సభ్యులందరికీ మంచి ఆరోగ్యం ప్రసాదించాలనేదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కొనుగోటి మౌనిక, సర్పంచి దార్ల కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ రఫీ అహ్మద్, తహశీల్దారు సుందరమ్మ, ఇఒఆర్‌డి సుమంత్, సిడిపిఒ సర్వేష్ఠ, వైద్యాధికారులు శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: సచివాలయ పరిధిలో పటిష్టంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలంతా వైద్య సేవలను ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక కోడూరుపాడు, ఎన్టీఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలను ఆయన పర్యవేక్షించారు. నగరవ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అనువైన రకాలతో మేలైన దిగుబడులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సాగుకు అనువైన వరి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా దిగుబడులను పెంచుకోవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. రాజ్ కుమార్ సూచించారు. మండలంలోని మండల వ్యవసాయ అధికారి వి.వి శిరీష రాణి ఆధ్వర్యంలో శుక్ర వారం వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సహాయ వ్య వసాయ సంచాలకులు ఏ. రా జ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేలైన వరి దిగుబడులు సాధించేందుకు అనువైన వరి రకాలను రైతులు ఎంపిక చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి, ఎఎబి సభ్యులు, ఎఇఒలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పొగాకు పంట నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: పొగాకు పంట నియంత్రణపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి కె.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2023-24 పంట కాలానికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు సాగు చేయాలని అధికంగా పొగాకు పొగాకు పండించడం వలన డిమాండ్ తగ్గి సరైన ధరలు అందక నష్టాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు బోర్డు అనుమతి లేకుండా కొత్త బ్యారన్‌లు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోయిన సంవత్సరం మార్కెట్ ను దష్టిలో ఉంచుకుని అధిక ధరలకు బారెన్, పొలాలు లీజుకు తీసుకోవద్దని తెలిపారు. పొగాకు సాగు ఖర్చు తగ్గించుకోవాలని తెలిపారు . అంతే కాకుండా తక్కువ పొలంలో ఎక్కువ దిగుబడి సాధించాలని తెలిపారు.కార్య క్రమంలో కందుకూరు 1వ వేలం కేంద్రం అధికారి శ్రీ చైన్ రామ్ మీనా,పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షులు శ్రీ మాదాల రమణయ్య, ఎరువుల కమిటీ ప్రతినిధులు శ్రీ మాధవ రావు, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ రామకష్ణ, శ్రీ ఇంటురి వెంకటేశ్వర్లు, ఐటీసీ మేనేజర్ ప్రవీణ్ బాబు, సునీల్, రవి, బోర్డు సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి

విద్యార్థులకు యూనిఫాంలు వితరణ

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు తెలుగు అధ్యాపకురాలు షేక్ షానాజ్ బేగం 15 మంది పేద విద్యార్థులకు యూనిఫామ్స్ ఉచితంగా శుక్రవారం అందించారు. వారి స్నేహితురాలైన హనుమంతుని పాడు మండలం సీతారాంపురం హైస్కూలు ఉపాధ్యాయురాలు, కె.నిర్మల చేత మరి కొంతమంది విద్యార్థులకు యూనిఫార్మ్స్ ఉచితంగా బహూకరించారు.ఈ సందర్భంగా వారిరువురికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జీతాలు ఇప్పించండి సారూ..

ప్రజాశక్తి-గుడ్లూరు: విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగులకి గత మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా జీతాలు ఇప్పిం చాలని చిరు ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు అకౌంట్స్ పిఆర్పీలు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టిటిఐలు భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ఐఆర్పీలు కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్పీలు జీతాలు రాక అవస్థలో పడుతున్నారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 675 మండలాల్లో 23 వేల మందికి పైగా జీతాల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఉన్నారు. దసరా పండగ కూడా పస్తులు లేకుండా జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

మేనిఫెస్టోకు అసలైన నిర్వచనం సిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మేనిఫెస్టోకు అసలైన నిర్వచనం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వరక విపూడి గ్రామంలో పలు అభి వద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటై న్ ప్రత్యేక కార్యక్రమంలో మం త్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇ చ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.

అంకితభావంతో పని చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు :విధినిర్వహణలో అంకిత భావంతో వ్యవహరిస్తూ, బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎస్ పి డాక్టర్ కె .తిరుమలేశ్వర్ రెడ్డి పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి ప్రతి శుక్రవారం "పోలీస్ వెల్ఫేర్ డే" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.




ప్రపంచ గుడ్డు దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు: ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అద్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ జరిగింది. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండే కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ వారు శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా, పౌష్టికాహారం లో ప్రముఖంగా ఉండి ఎన్నో ఆహార విలువలు అందించే గుడ్డును 300 మందికి పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు.

చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం పట్టించుకోదా..!

ప్రజాశక్తి-కందుకూరు: రాజమండ్రి జైల్లో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపో వడంలో కుట్ర దాగి ఉందని, ఆయనకు ఏదైనా జరిగితే రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పేర్కొన్నారు. ఇప్పటివరకు టిడిపి కార్యకర్తలు ఎంతో ఓపిగ్గా చూశారని, ప్రభుత్వ కుట్రలను ఇక సహించే స్థితిలో లేరన్నారు. తక్షణమే చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



ఇంటూరి రాజేష్

51వేల పోస్టులు భర్తీ

ప్రజాశక్తి-కందుకూరు: వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణ కోసమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. శుక్రవారం కందుకూరు పురపాలక సంఘ పరిధిలో కోటారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది వైసిపి వివిధ పదవుల్లో ఉన్న ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇసుక కోసం ఘర్షణ

ప్రజాశక్తి-గుడ్లూరు: సమీపంలోని ఉప్పుటేరులో ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్న రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగి కొట్లాటకి దారి తీసిన సంఘటన శుక్రవారం జరిగింది. గుడ్లూరు సమీపంలో ఉన్న ఉప్పుటేరు పై నిర్మించిన బ్రిడ్జి దగ్గర ఇసుక తోడుకునే సమయంలో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ చెలరేగి కొట్లాటకి దారి తీసింది.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-నెల్లూరు

రైతు సాధికార సంస్థ ద్వారా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకతి వ్యవసాయాన్ని విస్తరించేలా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల సంఘం, మత్స్యకార సంక్షేమ సమితి, రైతు సాధికార సంస్థ ఆద్వర్యంలో వి.ఆర్.సి మైదానంలో సింహపురి సేంద్రియ మేళా -2023 ను రాష్ట్ర మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, మత్స్య ఉప ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం, చిరుధాన్యాల స్టాళ్లను సందర్శించారు.ఈ సంధర్భంగా ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద అల్లూరి చంద్రశేఖర్ రాజుకు రూ.3.5 లక్షల సబ్సిడీతో రూ.10 లక్షల రుణ మంజూరు చెక్కును మంత్రి అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, మత్స్య ఉప ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలుంటాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రత్యేకంగా రాష్ట్రంలో ప్రకతి వ్యవసాన్ని విస్తరించాలన్న లక్ష్యంతో రైతు సాధికార సంస్థ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. కార్యక్రమంలో గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల సంఘం ప్రతినిధి కుమార స్వామి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బా రెడ్డి, ఎపి ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎల్డిఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

'కప్పిరి శ్రీనివాసులకు ప్రాణహాని'

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సంఘం నాయకులు కత్తిరి శ్రీనివాసులకు వైసిపి నాయకుల నుంచి ప్రాణహాని ఉందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు శుక్రవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం నాయకుడు కపిరి శ్రీనివాసులు బలమైన నాయకుడని అతనిపై అక్రమ కేసులు బనాయించి పీడీ యాక్ట్ పై అరెస్టు చేయడానికి వైసిపి ప్రయత్నిస్తుందని నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ప్లాన్ ప్రకారం పోలీసులు అనుచరిస్తున్నారన్నారు. అతని ఇంటి పరిసరాలను అగంతకులు గస్తీ కాశారని, ఈ తంతు సిసి ఫుటేజ్‌లో రికార్డ్ అయిందని తెలిపారు. ఆ రికార్డును పోలీసులకు ఇచ్చిన వారు పట్టించుకోకపోగా వారి ఇంట్లో గంజాయి ఉందని నెపంతో పోలీసులు వీరితోపాటు అంతర్ జిల్లా వైసీపీ గూండాలు వారి ఇంటి పై దాడులకు దిగుతున్నారన్నారు. రిక్కీ నిర్వహించిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని వారి ఆగడాలు కేవలం ఐదు నెలలు మాత్రమేనని టిడిపి, జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అప్పుడు వారికి సహకరించిన పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జిల్లా టిడిపి శ్రేణులు అందరూ శ్రీనివాసులు వెంట ఉందన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బలమైన టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారిని అరెస్టు చేసి రాబోయే ఎన్నికల్లో అనిల్ లబ్ధి పొందాలని చూస్తున్నారని వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనలు మేరకు...జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ అధ్వర్యంలో... నెల్లూరు నగరం నవాబుపేటలోని శివాలయంలో టీడీపీ నేతలు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కువ్వారపు బాలాజీ మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు,పాకాల పెంచలయ్య, కువ్వారపు నాగేశ్వరరావు, కొండ్రగుంట పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన సదస్సు



ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం వాయినందన స్రెస్‌వీధిలో ఉన్న సాయి ట్యుటోరియల్‌లో శుక్రవారం టెలివిజన్ ద్వారా "గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్"పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, ఎమ్.వి.ఎన్.ప్రసాద రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సాయి ట్యుటోరియల్ నిర్వాహకు పి.వి.సాయితేజ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సురేంద్ర టెలివిజన్ ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిల్లలపై ఎవరైనా తప్పు ప్రవర్తిస్తే వెంటనే వారిని ప్రతిఘటించి తల్లిదండ్రులకు లేదా టీచర్లకు తెలియజేయాలని తెలిపారు. పిల్లలు అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాయి ట్యుటోరియల్ నిర్వాహకు పి.వి.సాయితేజ మాట్లాడుతూ తమ ట్యుటోరియల్‌లో అడిగిన వెంటనే టెలివిజన్ ద్వారా పిల్లలకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఎలక్షన్ డిటిగా శ్యామ్ బాధ్యతలు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్‌గా శుక్రవారం శ్యామ్ బాధితలు చేపట్టారు. తహశీల్దార్ సానా శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టి బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరంగా జరగబోయే ఎన్నికల సజావుకు కృషి చేస్తామన్నారు. ఫారం 7,8, దరఖాస్తులకు బూత్ లెవెల్ అధికారులతో పాటు స్థానిక ఏజెంట్లు కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏజెంట్లను నియమించేటప్పుడు అన్ని పార్టీల నాయకులు జాగ్రత్త వహించాలన్నారు. ఎలక్షన్ ఓటర్ లిస్ట్‌లో తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్‌ఒలపై ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు.

నిత్యావసరాలు అందజేత



ప్రజాశక్తి-బిట్రగుంట : కాండ్ర గంగినాయుడు కుమారుడు కాండ్ర సతీష్ ఆదరణ కేంద్రానికి రూ.15వేలు విలువ చేసే నిత్యావసర వస్తువుల వితరణగా అందజేశారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ప్రతినెలా 1వ తేది తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆదరణ కేంద్రంలో మంచినీటి కోసం బోర్ వెల్ కూడా వేయించి అనాథలకు మంచినీటి సదుపాయం కల్పించారని కొనియాడారు. అనారోగ్యంతో ఉన్న వారికి మందులు కూడా అందచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సతీష్ నాయుడు యువసేన సభ్యులు పీట్ల ప్రత్యూష్, రమేష్, రవి, ఆదరణ కేంద్ర డైరెక్టర్ కట్టెల్లి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల నిరసన



ప్రజాశక్తి-కావలి : కావలి నుండి ఉదయగిరి వెళ్లే రోడ్డు 6 నెలలుగా మృత్యు లోయలా మారిందని అక్కడ త్వరగా రోడ్డు వేయాలని శుక్రవారం జనసేన పార్టీ కావలి 29వ వార్డ్ ప్రెసిడెంట్ జానీ, నాయకులతో కలిసి ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ కావలి - ఉదయగిరి మీదుగా పక్క జిల్లాలకు వెళ్లే రహదారిపై మున్సిపల్ వాటర్ హెవీ పైప్ లైన్ వెయ్యడానికి లోయలా తవ్వి వదిలేయడంతో అందులో పడికొందరు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు తెలిపారన్నారు. డబుల్ రోడ్డు ఉన్న అక్కడ మాత్రం వన్‌వే ఉండడంతో తెలిపారు. దానివల్ల విపరీతమైన యాక్సిడెంట్లు జరుగుతున్నా గత 6నెలలుగా ఎంఎల్‌ఎ, మున్సిపల్ కమిషనర్, ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మరో 10రోజుల్లో కానీ ఈ గుంతను పూడ్చకపోతే జనసేన పార్టీ తరుపున ఇంకా తీవ్ర నిరసన తెలుపుతూ ఈ గుంతను ఎంఎల్‌ఎ సిగ్గు తెచ్చుకునేలా తామే పూడుస్తామని తెలిపారు. జానీ, సమ్మన వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గత 6 నెలలుగా ఎంతో మందికి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్న పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సుధీర్, ఆలా శ్రీనాథ్, మల్లి, రాజా, శమ్మి, జిలానీ, వెంకీ, ప్రవీను, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి అధికారులతో సమీక్ష



ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి బూత్ లెవెల్ అధికారులతో శుక్రవారం తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. చనిపోయిన వారిని గుర్తించి ఓట్లు తొలగించాలని ఇంటి డోర్ నెంబర్లు కచ్చితంగా వేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల ఎన్నికల డిప్యూటీ తహశీల్దర్ శ్యామ్, లలితమ్మ సీనియర్ అసిస్టెంట్ సంధాని, జూనియర్ అసిస్టెంట్, మండల స్థాయి బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

పవన్‌పై వ్యక్తిగత దూషణలు తగవు

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై మళ్లీమళ్లీ వ్యక్తిగతంగా దూషణ చేయడం, యావత్తు స్త్రీ జాతికి అవమానపరిచినట్లే అని, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సమ్మను.వెంకటసుబ్బయ్య ప్రకటనలో ఖండించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి వెంటనే స్త్రీ జాతికి క్షమాపణ చెప్పాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

'భవిత'లో చిన్నారి జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-కావలి : పొన్నూరు చెంచయ్య, సుకన్యల ముద్దుల మనవరాలు పొన్నూరు వెంకటహరీష్ శ్వేత కుమార్తె పరిమళఆధ్యా పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం భవిత మానసిక వికలాంగులు మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, వేడుకను పంచుకున్నారు. ఈ సందర్భంగా భవితలోని పిల్లలకు విద్యోపకరణాలు, పౌష్టికాహారంను మాధవి అందజేశారు. భవిత నిర్వాహకులులక్ష్మి, మమతలు మాట్లాడుతూ వెంకట హరీష్, శ్వేత తమ కుమార్తె పరిమళఆధ్యా జన్మదిన వేడుకలో అభాగ్యులైన మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు ఆనందం కలిగించేలా చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఆనందం వారిలో చైతన్యం కలిగిస్తుందని తెలిపారు.

చంద్రబాబు త్వరగా తిరిగి రావాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ అయిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు నిరసిస్తూ ఆయన క్షేమంగా తిరిగి రావాలని అలాగే ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ మండలంలోని బట్టేపాడు గ్రామంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ చల్లా మాల్యాద్రి ఆధ్వర్యంలో శ్రీ దివ్యమాంబ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, చంద్రా మల్లికార్జున్ నాయుడు, వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, కొర్రపాటి సీనయ్య నాయుడు, బాబు, సురేష్, మల్లికార్జున్ రెడ్డి, నంద మోహన్, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణించే విధంగా ప్రభుత్వం ఒత్తిడి చేసి చంపాలని చూస్తున్నారని కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోతిరెడ్డి పాలెంలో ప్రతి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైల్లో ఉన్న బాబుకు చలి నీళ్లు ఇచ్చి చంపాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన ఆరోగ్య రిపోర్ట్ కుటుంబసభ్యులకు చూపకుండా జైలర్‌కు ఇస్తున్నారని తెలిపారు. 35రోజులు జైల్లో పెట్టి కానరాని రీతిలో బాబు ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తిరుమూరు అశోక్ రెడ్డి, తిరుమూరు రవీంద్ర రెడ్డి, ఇంత మల్లారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపిటిసి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, జివి నాగరాజు, కొల్లామద్ రెడ్డి, కొల్లా ఆదిశేషరెడ్డి, మాజీ కోఆప్షన్ జహంగీర్ రజక సంఘం అధ్యక్షులు మున్నూరు మల్లికార్జున, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని ఇసుకపల్లి ఇస్లామాబాద్ కాలనీ మసీదులో టిడిపి నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బీద గిరిదర్ మాట్లాడుతూ టిడిపి అడినేత చంద్రబాబు నాయుడు జైలు నుంచి తొందరగా విడుదల కావాలని ఆరోగ్యంగా ఉండాలని మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అరగల రమణయ్య, షేక్ నజీర్ భాషా, చెంతాటి రాజశేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎఇ ప్రకటనలో తెలియజేశారు. 14వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతులు జరుగుతున్న సందర్భంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రజలు సహకరించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-జలదంకి

మండల స్థాయి స్పందన కార్యక్రమంలో గుర్తించిన రెవెన్యూ సమస్యలను గ్రామ సభలు ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నిర్ణీతకాల వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమం ద్వారా భూముల రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో మ్యూటేషన్లు, ఎఫ్ లైన్ సర్వే, వెబ్ ల్యాండ్‌లో లోటుపాట్లు సరిచేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతృప్తి కర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జలదంకిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. 126 అర్జీలను ప్రజలు అందజేశారని, నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. 90శాతం అర్జీలు భూ సమస్యలపై అందాయని, ప్రధానంగా డికేటి భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు, అసైన్డ్‌మెంట్ పట్టాలు, వన్‌బి, రెవెన్యూ రికార్డుల్లో తప్పులు, సాదాబైనామా మ్యూటేషన్లు మొదలైన అంశాలపై అర్జీలు అందాయన్నారు. జలదంకి, బ్రాహ్మణక్రాక, చిన్నక్రాక, గట్టుపల్లి గ్రామాల నుంచి ఎక్కువగా భూ సమస్యలపై అర్జీలు అందినట్లు తెలిపారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అసైన్‌మెంట్ పట్టాల మంజూరు కోసం 20వ తేదీ లోగా జాబితాను తయారుచేసి పంపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్, జెడ్‌పి సిఇఒ బి.చిరంజీవి, ఎంపిడిఒ, శ్రీధర్ బాబు, తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, డిపిఒ సుస్మిత, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్ పిడిలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, సిపిఒ ఎస్ రాజు, సర్వే రికార్డుల ఎడి హనుమాన్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఆర్‌టిసి ఆర్ ఎం శేషయ్య, డిప్యూటీ కమిషనర్ లేబర్ వెంకటేశ్వర రావు, డిటిసి చందర్, డిఎస్‌ఒ వెంకటేశ్వర్లు, ఎస్‌ఇలు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, విద్యుత్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, సంక్షేమ అధికారులు పలువురు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అర్జీని స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ కూర్మనాథ్

'సేవియర్స్' మెగా రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి-కావలి

కావలికి చెందిన సీనియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏకకాలంలో రెడ్‌క్రాస్, విశ్వోదయ ఇంజనీరింగ్ కాలేజ్, ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్‌లలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 500మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం రవి నర్సింగ్ హోమ్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కావలి, ఆధ్యాయ స్వచ్ఛంద సేవాసంస్థ, ఐఆర్‌సిఎస్ యోగా కేంద్రం, రోటరీ క్లబ్, ఎస్‌బిఐ టౌన్ బ్రాంచ్, జెబివి వారు సహకారం అందించారు. కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు లైఫ్‌కేర్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నళిని వద్ద, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ సుధీర్ నాయుడు, ప్రకాశం జిల్లా బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు పాల్గొని రక్తదాతలను, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సేవియర్ సభ్యులు మాట్లాడుతూ తమకు ఈ కార్యక్రమానికి సహకారం అందించిన విశ్వోదయ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి, ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యానికి, శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ రవికి, డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడుకు, రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్ హరినారాయణ రెడ్డికి, లైఫ్‌కేర్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నళిని వద్దకు, ఆధ్యాయ స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు ఐఆర్‌సిఎస్, ఐఆర్‌సిఎస్ యోగా కేంద్ర నిర్వాహకులు జనార్దన్ గురూజీకి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కావలి చైర్మన్ రవి ప్రకాష్‌కు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దినేష్‌కు, జన విజ్ఞాన వేదిక సభ్యులకు, వారి పిలుపునందుకొని స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రక్తదాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారందరి సహకారం ఎప్పుడు తమకు ఉండాలని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సేవియర్ సభ్యులు, రెడ్‌క్రాస్ బాధ్యులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దాతలు

ఎస్‌ఇబి స్టేషన్ ఎదుట బాధితుడి ఆందోళన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని ఎస్‌ఇబి అధికారులు తన వద్దే డబ్బులు తీసుకొని తన ట్రాక్టర్‌నే పట్టుకొని సీజ్ చేసి, రూ.20వేలు ఫైన్ వేశారని ముదివర్తి పాలెం గ్రామానికి చెందిన బాధితుడు గంగపట్నం రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం ఈ మేరకు మండలంలోని ఎస్‌ఇబి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా ట్రాక్టర్ నడిపి జీవనం సాగిస్తున్నాని నెల్లూరు ఎఇఎస్ స్క్వాడ్ ఎస్‌ఐ తనవద్ద నెలకు రూ.10వేల చొప్పున కట్టించుకుంటూ, ఎస్‌ఇబి అధికారులకు రూ.7వేల చొప్పున కట్టినా కూడా తన ట్రాక్టర్‌పై అక్రమంగా కేసు నమోదు చేశారని వాపోయాడు. ఇందుకూరుపేట మండలంలో పెన్నా పరివాహక ప్రాంతాల నుండి ఇసుకను యథేచ్ఛగా నిత్యం అడ్డదారుల్లో రవాణా చేస్తుంటారన్నారు. అన్ని జరుగుతున్నా ఎస్‌ఇబి అధికారులకు ఇవేమీ పట్టవన్నారు. మండలంలో సుమారు 50 నుండి 60 ట్రాక్టర్లు ఉన్నాయని, ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10వేల చొప్పున ఎస్‌ఇబి స్టేషన్‌కు మాముళ్లు అందుతున్నాయన్నారు. బెల్ట్ షాపుల నుండి రూ.5వేల నుండి రూ.10వేల వరకు అందుతున్నాయని తెలిపారు. ఈ విషయాలపై ఎస్‌ఇబి సిఐ బాలకృష్ణను వివరణ కోరగా.. పొంతన లేని సమాధానం ఇవ్వడం కోసం మెరుపు ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఎస్‌ఇబి అధికారులపై దృష్టి పెట్టి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సదరు బాధితులు వాపోయాడు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపాలని బాధితుడు కోరాడు.



మాట్లాడుతున్న రవిచంద్ర

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక పశువైద్యశాల ప్రాంగణంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం ఎపి పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగ దూడలను సంరక్షించుకొని మేలు జాతి పాడి పశువులుగా అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ కృత్రిమ గర్భధార కార్యక్రమం ద్వారా రైతులు మేలు జాతి పశువుల ఉత్పత్తి కోసం లేక దూడల పెంపకం చేపట్టి తమ ఆదాయ అభివృద్ధితో జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా అయితే ఇంటి వద్దకే వైద్యం అందిస్తుందో పశువులకు కూడా అదేస్థాయిలో ఇంటి వద్దకే పశువులకు వైద్యసేవలు అందిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు సంచార పశువైద్య వాహనాలు ఏర్పాటు చేసి పశువులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తుందన్నారు. ఈ లేగ దూడల ప్రదర్శనలో మొదటి బహుమతిగా ఎర్ర గంగులు సుబ్బులు, ముప్పల వెంకటేశ్వర్లు, మూడో బహుమతి గంగినేని రమణయ్యలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఎడిఎ గురు జయంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తారాస్థాయిలో వైసిపిలో వర్గ విభేధాలు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి కందుకూరు నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఎంఎల్‌సి తూమాటి మాధవరావు వర్గీయుల వ్యవహారం రసాబాసగా మారింది. నెల్లూరులో గురువారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కందుకూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి వ్యవహార శైలిపై దండయాత్ర చేసేందుకు తూమాటి మాధవరావు అభిమానులు నాలుగు కార్లలో వెళ్లారు. నెల్లూరు సమావేశంలో మహీధర్ రెడ్డి తీరుతెన్నులు బాగాలేవంటూ విమర్శలు గుప్పించారు. వలేటి వారిపాలెం మండలం వైసిపి మాజీ కన్వీనర్ దామా ప్రవీణ్ మహీధర్ రెడ్డి టిడిపి వారికి మాత్రమే పనులు చేస్తున్నారని ధ్వజమెత్తాడు. ప్రవీణ్ చేసిన అరోపణలు సమావేశంలో కొద్దిపాటి అలజడిని సృష్టించాయి. ఉళవపాడు మండల వైసిపి జెసిఎస్ కన్వీనర్ ధనకోటి ఆగ్రహంతో ప్రవీణ్ పైకి వెళ్లబోయారు. అక్కడే ఉన్న పోలీసులు పరిస్థితిని నియంత్రించారు. ఉలవపాడు మండలానికి చెందిన టీచర్స్ ఫెడరేషన్ నాయకుడు కేశవరెడ్డి జాలిరెడ్డి సైతం పార్టీలో తనకు అన్యాయం జరిగిందంటూ ధ్వజమెత్తాడు. తనపై అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు. కందుకూరు పట్టణానికి చెందిన కొల్లూరు కొండయ్య అలియాస్ గ్యాస్ కొండయ్య అనే వ్యక్తి కూడా తమ కుటుంబానికి చెందిన గ్యాస్ డీలర్ షిప్‌పై కేసులు బనాయించాలని ఫిర్యాదు చేశారు. గుడ్లూరు మండలం మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి పార్టీలో తనకు అన్యాయం జరిగిందని వాపోయాడు. ఈ ఫిర్యాదుల అరోపణలపై ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి హుందాగా స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలపై ఆయన ఏం మాట్లాడలేదు. ఆరోపణలపై విచారణ జరిపించాలని సభా వేదికపైనే ఉన్న విజయ్‌సాయి రెడ్డిని కోరారు. విచారణ కోరడం ద్వారా తనపై వచ్చిన ఆరోపణలో వాస్తవం లేదని విజయ సాయిరెడ్డికి మహీధర్ రెడ్డి పరోక్షంగా చెప్పినట్లే అయింది. సమావేశంలో కొసమెరుపు ఏమిటంటే తనకు మహీధర్ రెడ్డికి మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు ప్రకటించడం ఆయన అభిమానుల్లోనే ఆశ్చర్యానికి గురిచేసింది. ఓ పథకం ప్రకారమే తూమాటి అనుచరులు ప్రత్యేకంగా నాలుగు కారులో నెల్లూరు సమావేశానికి వెళ్లారు. మహీధర్ రెడ్డితో తనకు విభేధాలు లేవని తూమాటి మాధవరావు స్పష్టం చేయడంతో ఆయన అభిమానులు అవాక్కయ్యారు. నిజానికి మహీధర్ రెడ్డిపై తూమాటి మాధవరావు చాలా కాలంగా పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిసింది. తూమాటి చేసిన ఫిర్యాదులపై అధిష్టానం జరిపిన విచారణలో రుజువు కాలేదు. మహీధర్ రెడ్డితో విభేదాలు లేవని ప్రకటించిన తూమాటి మాధవరావు తన ఉపన్యాసం చివరలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఎవరికి అభ్యర్థిత్వం ఇచ్చినప్పటికీ కలిసి పనిచేస్తానని చెప్పటం విశేషం. అంటే పార్టీ అధిష్టానం తనకు అభ్యర్థిత్వ ఇస్తుందని ఆశ తూమాటిలో ఇంకా మిగిలి ఉంది. అయితే విజయ్‌సాయి రెడ్డి మాత్రం కందుకూరు నియోజకవర్గంలో మానుగుంట మహీధర్ రెడ్డిని మళ్లీ ఎంఎల్‌ఎ గెలిపించాలని సమావేశంలో స్పష్టంగా కోరారు.



తూమాటి మాధవరావు



మానుగుంట మహిధర్‌రెడ్డి

ప్రమాదభరితంగా కల్వర్టు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు తూర్పు బోయమడుగుల మధ్యలో ఉండే కల్వర్టుపై ప్రయాణం ప్రమాదభరితంగా మారిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గండిపాలెం రిజర్వాయర్ నుండి వచ్చే 5వ నెంబరు కాలువపై సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కల్వర్టు సగం ధ్వంసం కావడంతో రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించే వ్యక్తులకు ప్రమాదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. రెండు దారులు విడిపోయే ఈ ప్రదేశంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని పరిస్థితి ఇప్పటికే చాలా మంది ఈ కల్వర్టుపై ప్రమా దాలు సంభవించిన దాఖలాలు ఉన్నాయి. సంబంధిత అధికా రులు ఈ కల్వర్టుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



దెబ్బతిన్న కల్వర్టు

భావనకు జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-బిట్రగుంట



విశ్వనాథరావు పేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న వై.భావన జాతీయస్థాయి గుర్తింపు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని సర్పంచ్ గండూరి మంజుల శాలువాతో సత్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ న్యూఢిల్లీలో జరుగుతున్న ప్రతిభ గుర్తింపు కార్యక్రమంలో మన విశ్వనాథరావుపేట పంచాయతీ జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో చదువుతున్న భావన రైతులు రాత్రి వేళల్లో ప్రమాదాల తప్పించేందుకు ఫ్రెండ్లీ స్టిక్ తయారు చేసిందని, దాని సాయంతో పొలంలో తెగివున్న విద్యుత్ వైర్లను సెన్సార్ సాయంత్రం గుర్తించవ చ్చని, భావన ప్రతిభకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఠాగూర్, వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, ఎంపిపి సుజాత పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఆర్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో ఆర్‌ఎస్‌ఆర్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సహాయ సహకారాలతో మెగా శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో 62మంది రక్తదానం శిబిరాలను నిర్వహించామని ఇప్పటివరకు 45 క్యాంపులు నిర్వహించి 2300 యూనిట్లు రక్తం దానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ సిబ్బంది శేఖర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, పద్మ, కళాశాల ఎన్‌ఎస్-ఎస్ సమన్వయకర్తలు ఏ.కిరణ్ కుమార్, వై.కిరణ్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండల పరిధిలోని కుల వృత్తుల లబ్ధిదారులు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కుల వత్తులకు వడ్రంగి, పడవల తయారీదారులు, కుమ్మరి, కమ్మరి, స్వర్ణకారులు, శిల్పాకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, తాపీ పని చేసేవారు, బుట్టలు అల్లేవారు, బొమ్మల తయారీదారులు, బట్టలు ఉతికే రజకులు, క్షురకులు, దర్జీలు, చేపల వల తయారీదారులు వీరు అర్హులు అని తెలిపారు. మొదటి విడత లక్ష రూపాయలు, రెండవ విడత రెండు లక్షల రూపాయలు లోను రూపంలో అందజేయబడుతుందన్నారు. అవకాశాన్ని వివిధ కులవృత్తులకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కావలి : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలియజేశారు. కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. బాబు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసి కూడా జైలు అధికారులు వైద్యాధికారులకు సమాచారం ఇవ్వకుండా నిరంకుశ విధానాలు అవలంభించడాన్ని ఖండిస్తున్నామన్నారు. వైద్యాధికారులు విడుదల చేయాల్సిన హెల్త్ బులిటెన్‌ను జైలు సూపరింటెండెంట్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. బాబుపై నిర్లక్ష్యం వహిస్తే టిడిపి కార్యకర్తలు ఊరుకోరని జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించేంతవరకు నిద్రపోరని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, నియోజకవర్గ లీగల్‌సెల్ అధికార ప్రతినిధి గొట్టిపాటి మనోరమ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, రూరల్ మండలం రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, వార్డ్ ఇన్‌ఛార్జులు శానం హరి, మంచాల ప్రసాద్, ముఖ్య నాయకులు పులిమి భాస్కర్ రెడ్డి, పేరం రవిబాబు, పెనుగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాలేపాటి సబ్బానాయుడు

టిడిపి సాధికారిక సర్వే

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని 3వ వార్డులో టిడిపి కుటుంబ సాధికారక సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. అదేవిధంగా "బాబుతో నేను" అనే కార్యక్రమాన్ని చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టుకు ప్రజలందరూ మద్దతు పలకాలని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, తోట వెంకటేశ్వర్లు, గయాజ్, ఎజాస్, మనోజ్, మహేంద్ర, కామాక్షయ్య, షాజహాన్, గంగినేని సురేంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి



: కొండాయపాలెం పంచాయతీ వెంకట్రావు పల్లెలో మాజీ ఎంఎల్‌ఎ నియోజక వర్గం ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ చింతన బోయిన బయన్న ఆధ్వర్యంలో శుక్రవారం 'బాబుతో నేను' కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి ఓబుల్ రెడ్డి, బొజ్జా నరసింహులు, నలిపోగు రాజా, మాబాషా, గడ్డం నాయుడు, సురేష్, గురు, జల్సా, రామమోహన్, శివకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'



ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షణ కవచం లాంటిదని ఎంపిడిఒ నాగమణి అన్నారు. శుక్రవారం మండలంలోని బూదవాడ సచివాలయంలో సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అలుపెరగని కృషి చేస్తున్నారని, అందుకోసం అనేక వినూత్న పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో మహిళలకు సంబంధించి గైనకాలజిస్ట్ వైద్యులు, కంటి పరీక్షలు, పలు రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు రమణమ్మ, సర్పంచ్ మంచాల హరిబాబు, ఉప సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు బేరి రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ ఆనంద రావు, ముటుకుంద సిద్ధారెడ్డి, పెగళ్లపాడు సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, వైద్య, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు, ఇది పేదవారికి వరం లాంటిదని ఇందుకూరు పేట వైసిపి నేత గుణపాఠి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ మహోత్తర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో గురజాల జ్ఞాన స్వరూప్, వాసు, ఎంపిడిఒ నాగేంద్రబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని రుద్రకోట పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రుద్రకోట గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు బాలింతలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్, ఎపిఎం కాంతారావు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్ నాయుడు ప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, రుద్రకోట సర్పంచ్ లక్ష్మి, సచివాలయం సెక్రటరీ మస్తాన్, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానిన సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను పరీక్షించేందుకు ప్రత్యేక డాక్టర్లు ప్రభుత్వం నియమించిందని తెలిపారు. వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, డాక్టర్ సీమా తప్సం, సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు బొంత సుధీర్, పద్మమ్మ, భారతి, అంగన్వాడి సూపర్‌వైజర్ కోటేశ్వరీ, నిర్మల, ఆదిలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.